క్లుప్తంగా

వైభవంగా రాములోరి కల్యాణం



ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

హయత్‌నగర్: అబ్దుల్లాపూర్‌మెట్టు మండలంలో ప్రసిద్ధి చెందిన పసుమాముల రామగిరి సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవం సోమవారం రాత్రి వైభవగా జరిగింది. పరిసర గ్రామాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

సీఐ శంకర్‌కుమార్



విద్యార్థులతో మాట్లాడుతున్న సీఐ శంకర్‌కుమార్

యాచారం: పాఠశాల స్థాయిలోనే బాలికలు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ఆదిశగా ప్రయత్నించాలని యాచారం సీఐ శంకర్‌కుమార్ సూచించారు. నందివనపర్తి ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన 'బాలిక సాధికరత' సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గొప్ప అవకాశాలను కల్పిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బాలికలు కరాటేను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వెంకటరామశాస్త్రీ, ఉపాధ్యాయులు రమావత్ కిషన్, వెంకట్‌రెడ్డి, పద్మశ్రీ, శ్రీలత, అరుణ, విజయరాణి, భోజయ్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న ప్రతిష్ఠాపనోత్సవాలు



దాతలను సన్మానించిన కమిటీ సభ్యులు

ఆమనగల్లు: మండలం పరిధిలోని ఆకుతోట పల్లి సమీపంలోని గౌరారంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం ఆలయంలో అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలు కొండల్‌రావ్, దామోదర్‌రావ్, రాఘవేందర్‌రావ్, అనిల్‌రావ్‌ను సత్కరించారు. ఉత్సవాల్లో దేవాలయ కమి టీ సభ్యులు భాస్కర్‌రావ్, వెంకటరాములు, అంజన్‌రావ్, శ్రీనివాస్‌రావ్, కొండల్, సీతారామరావ్, సాయిరెడ్డి, పాపిరెడ్డి, లక్ష్మణ్‌రావ్, ఎంపీటీసీ నారాయణ పాల్గొన్నారు.

హాస్టల్స్ నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

ఇబ్రహీంపట్నం రూరల్: ప్రైవేట్ హాస్టల్స్ నిర్వాహకులు తప్పకుండా నిబంధనలు పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు స్పష్టం చేశారు. మంగళవారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని మంగళ్‌పల్లిలో గల ప్రైవేట్ బాలికల, బాలుర హాస్టల్స్ యాజమాన్యులతో మంగళవారం ఆయన సమావేశమై మాట్లాడారు. హాస్టల్స్ నిర్వాహకులు నిబంధనలు పాటించాలని కోరారు. బాలికల హాస్టల్స్‌లో తప్పనిసరిగా మహిళా ఉద్యోగులను నియమించుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హాస్టల్స్‌లో చేరిన ప్రతి విద్యార్థి, వ్యక్తుల పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని చెప్పారు. విజిటర్స్ రిజిస్టర్ విధిగా మెయింటెన్ చేయాలని అన్నారు. యజమానులు ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సీఐ సత్యానారయణ, ఎస్ఐ మారయ్య, హాస్టల్ యజమానులు, సిబ్బంది పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్, వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు (కిలో...రూపాయల్లో..) టమోటా లోకల్ 19, వంకాయ 23, బెండ 35, పచ్చిమిర్చి 60, కాకర 35, బీర 45, క్యాలీఫ్లవర్ 20, క్యాబేజీ 19, క్యారెట్ 37, దొండ 28, ఆలు 35, ఉల్లి 19, గోకర 36, దోస 16, సొర 11, పొట్ల 18, అరటి 09, చిక్కుడు 45, అర్వి 37, మునగ 28, చిలగడదుంప 70, బీట్‌రూట్ 19, కీర 25, ఫ్రెంచ్ బీన్స్ 75, కాప్సికమ్ 65. బుధవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే ఈ ధరలు అమలులో ఉంటాయి.



తలకొండపల్లిలో హనుమాన్ శోభాయాత్ర



ఆమనగల్లు: శోభాయాత్రలో చిన్నారుల సందడి

ఘనంగా హనుమాన్ జయంతి



ఆమనగల్లు: ఎమ్మెల్యే కసిరెడ్డిని సన్మానిస్తున్న అర్చకులు



కడ్తాల్: పూజలో పాల్గొన్న నాయకులు, ప్రజలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన ప్రముఖులు
- శోభాయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు

ఆమనగల్లు: ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆమనగల్లు హనుమాన్ ఆలయంలో మంగళవారం ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, ఆమనగల్లు ఎంపీపీ అనిత, మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు శెట్టిపల్లి సత్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మానయ్య, నాయకులు సురేందర్‌రెడ్డి, కృష్ణనాయక్, బాబా, మైసయ్య, అలీం, ఖాదర్, కరీం, రఫీ, ఫిరోజ్, కొండల్, శ్రీనునాయక్, నరేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాడ్గులలో బైక్ ర్యాలీ

మాడ్గుల: హనుమాన్ జయంతి సందర్భంగా మాడ్గుల మండల పరిధిలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ఆలయల్లో అన్నదానం నిర్వాహించారు. మండల కేంద్రంలో కాషాయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు.

కడ్తాల్ మండలంలో..

కడ్తాల్: మండల పరిధిలోని గ్రామాల్లో హనుమాన్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక హనుమాన్‌ఘాట్ ఆంజనేయస్వామి ఆలయంతో పాటు వివిధ హనుమాన్ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు జరిపారు. పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్, నాయకులు నర్సింహ, బీక్యనాయక్ ఉన్నారు.

హనుమాన్ చాలీసా పఠనం..

కడ్తాల్: ఆధ్యాత్మిక కార్యక్రమాలతో భక్తిభావం పెంపొందడంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్తా అన్నారు. మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామ సమీపంలోని వీరాంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. నలభై రోజుల దీక్షలు పూర్తయిన నేపథ్యంలో ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలతో పాటు హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వర మహాపిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు వీరయ్య, శ్రీను, సురేందర్‌రెడ్డి, మురళీ, మాజీ సర్పంచ్ శంకర్, నర్సింహ, రాజుగౌడ్ తదితరులు ఉన్నారు.

తలకొండపల్లి మండలంలో..

తలకొండపల్లి: మండల పరిధిలోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువత బైక్ ర్యాలీ, శోభాయాత్ర నిర్వహించారు. జై హనుమాన్ నినాదాలతో హోరెత్తించారు. ప్రతి ఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలన్నారు. బీజేవైఎం కన్వీనర్ అనిల్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

మున్సిపల్ కమిషనర్‌కు కాలనీవాసుల వినతి



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని త్రిశక్తినగర్, బీరప్పగడి కాలనీలో సమస్యలు పరిష్కరించాలని కాలనీ అధ్యక్షుడు కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి పురుషోత్తం కోరారు. మంగళవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్‌కు ఈమేరకు వారు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. కొంత కాలంగా త్రిశక్తి కాలనీలో 1000 ఫీట్లు మేర బోర్లు వేసినా నీల్లు రావడం లేదన్నారు. దీనికి తోడు కాలనీలో కృష్ణతాగునీరు సరిపడా సరఫరా చేయడం లేదని తెలిపారు. కాలనీలో సీసీ రోడ్లు వేయాలని, డ్రైనేజీ సమస్య తీర్చాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. చెత్త కుండీలు ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో పలుమార్లు ఆయా సమస్యలపై ఫిర్యాదు చేసినా స్పందించలేదని వాపోయారు. ఇప్పుడైనా స్పందించి సమస్య పరిష్కరించకుంటే కాలనీవాసులతో కలిసి ఆందోళన నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

తహసీల్దార్ లలిత

ఆమనగల్లు: ప్రతీ ఓటర్ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమనగల్లు తహసీల్దార్ లలిత కోరారు. ఆమనగల్లు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజున దివ్యాంగులు, వయోవృద్ధులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అనంతరం పట్టణంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించడంతో పాటు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వసంత, ఐసీడీఎస్ సీడీపీఓ రోజ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, బీఎల్‌ఓలు, వివిధ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుధం..

తుర్కయంజాల్: ప్రతి ఓటరు ఓటుహక్కును వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి.సత్యానారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం రాగన్నగూడలోని వార్డు కార్యాలయంలో మెప్మా సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో గడిచిన కొన్నిరోజులుగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఓటు వజ్రాయుధం లాంటిదని తెలిపారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, ఈఈ హరీష్ పాల్గొన్నారు.



ఓటుహక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజలు

మరోసారి బీజేపీదే అధికారం

బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్



యాచారం నుంచి తరలివెళ్తున్న బీజేపీ శ్రేణులు

యాచారం: భువనగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బూర నర్సయ్యగౌడ్ గెలుపు ఖాయమని ఆ పార్టీ యాచారం మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ పేర్కొన్నారు. బూర నర్సయ్యగౌడ్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం యాచారం మండలం నుంచి పెద్ద సంఖ్యలో బీజేపీ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ... దేశ ప్రజలు నరేంద్రమోదీని మూడోసారి ప్రధానిని చేయాలని ఎదురూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలతో తెలంగాణ రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తేనే గ్రామాలుఅభివృద్ధి చెందుతాయని అన్నారు. బీజేపీ నాయకులు యాదగిరిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శాంతికుమార్, కృష్ణ, రాజు పాల్గొన్నారు.

కేంద్రంలోనూ కాంగ్రెస్‌దే విజయం



ఆమనగల్లు నుంచి తరలుతున్న కాంగ్రెస్ నాయకులు



తలకొండపల్లి నుంచి తరలుతున్న కాంగ్రెస్ శ్రేణులు

- నాగర్ కర్నూల్ జనజాతరకు తరలిన ఆ పార్టీ శ్రేణులు
- లోక్‌సభ ఎన్నికల్లో విజయంపై ధీమా

ఆమనగల్లు: నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లిలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జనజాతర సభకు మండలం నుంచి పెద్దఎత్తున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. వివిధ గ్రామాల నుంచి ఆమనగల్లు పట్టణానికి చేరుకున్న నాయకులు.. వాహనాల్లో బిజినేపల్లికి తరలివెళ్లారు. ఆమనగల్లు మాజీ జెడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ అనిత, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ కేశవులు, మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు సత్యం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, నాయకులు కృష్ణనాయక్, మల్లయ్య తదితరులు ఉన్నారు.

మల్లురవి గెలుపు ఖాయం

తలకొండపల్లి: నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి గెలుపు ఖాయమని ఆ పార్టీ మండలాధ్యక్షుడు డోకూరి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మల్లు రవికి మద్దతుగా మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిజినేపల్లిలో నిర్వహించిన బహిరంగ సభకు తరలివెళ్లారు. కాంగ్రెస్ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు భగ్‌వాన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భగ్‌వాన్‌రెడ్డి, ఎంపీటీసీ జోగు రమేష్, డేవిడ్, రఘురాములు, తదితరులున్నారు.

కడ్తాల్ నుంచి..

కడ్తాల్: నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లురవికి మద్దతుగా బిజినేపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జనజాతర బహిరంగ సభకు మంగళవారం మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. అంతకు ముందు మండల కేంద్రంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు భాస్కర్‌రెడ్డి, జహంగీర్ అలీ, బాలరాజు, దుర్గారెడ్డి, జవహర్‌లాల్, రాంచందర్‌నాయక్ ఉన్నారు.

'బుర్రపిట్ట' బాలగేయాల పుస్తకావిష్కరణ

కడ్తాల్: ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని రావిచేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయురాలు గద్వాల కిరణ్‌కుమారి రాసిన 'బుర్రపిట్ట' (బాలగేయాలు) పుస్తకాన్ని ఆ పాఠశాలలో మంగళవారం ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు సమక్షంలో పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సత్యనారాయణ, ఉపాధ్యాయులు బాలీశ్వర్‌రావు మాట్లాడుతూ.. బాల సాహిత్యం, కథలు, గేయాలు చిన్నారులకు ఎంతగానో ఆసక్తిని కలిగిస్తాయని అన్నారు. పుస్తకాల ప్రాధాన్యతను వివరించడంతో పాటు పుస్తక విశేషాలను విద్యార్థులకు వివరిస్తూ కవయిత్రి గద్వాల కిరణ్‌కుమారిని వారు అభినందించారు.



బుర్రపిట్ట పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజీవన్, స్వరూప, కౌసల్య, చంద్రకళ, రమేష్, ఆర్‌పీ మల్లేశ్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

నాలుగోరోజు 18 నామినేషన్లు



ఆర్‌ఓకు నామినేషన్ పత్రం అందజేస్తున్న బూర, చిత్రంలో కేంద్రమంత్రి జైశంకర్ తదితరులు

భువనగిరిటౌన్: భువనగిరి లోక్‌సభ నియోజకవర్గానికి మంగళవారం 18 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్, సీపీఎం అభ్యర్థి ఎం.డి.జహంగీర్ ఉన్నారు. అభ్యర్థుల నుంచి రిటర్నింగ్ అధికారి హనుమంత్ కె.జెండగే నామినేషన్లు స్వీకరించారు. బీజేపీ, సీపీఎం అభ్యర్థులు ఇప్పటికే నామినేషన్ వేసినప్పటికీ మంగళవారం మరోసెట్ దాఖలు చేశా రు. కాగా, మంగళవారం బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి కేంద్రమంత్రి జైశంకర్, బీజేపీ శాసనసభ పక్ష నాయకుడు మహేశ్వర్‌రెడ్డి, ఓబీసీసెల్ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. అంతకుముందు భువనగిరి పట్టణం వినాయక చౌరస్తాలో నిర్వహించిన బహిరంగా సభలో కేంద్ర మంత్రి జైశంకర్ ప్రసంగించారు.

బీఫాం అందుకున్న 'చామల'



బీఫాం అందుకుంటున్న కిరణ్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్: గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మంగళవారం బీఫాం అందజేశారు. భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ బీఫాం అందజేశారు.

ఆర్థికసాయం అందజేత

కడ్తాల్: మండల పరిధిలోని మైసిగండి గ్రామానికి చెందిన దేవానాయక్ ఇటీవల మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని మంగళవారం ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, గిరిజన నాయకులు రాందాస్‌నాయక్ పరామర్శించి.. ఎంపీపీ రూ.5 వేలు, రాందాస్‌నాయక్ రూ.5 వేలు ఆర్థికసాయం అందించారు. పరామర్శించిన వారిలో శ్రీనునాయక్, అర్జున్, కిషన్‌నాయక్, రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

మహేశ్వరం ఇన్‌చార్జి కేఎల్లార్, పీసీసీ అధికార ప్రతినిధి నిజాముద్దీన్

పహాడీషరీఫ్: కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమని మహేశ్వరం ఇన్‌చార్జి కేఎల్లార్, పీసీసీ అధికార ప్రతినిధి నిజాముద్దీన్ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తుండడంతో జల్‌పల్లి మున్సిపాలిటీలోని బీఆర్‌ఎస్ నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్ గూటికి చేరారు. ఇప్పటికే పలువురు కౌన్సిలర్లు పార్టీ మారగా, తాజాగా బీఆర్‌ఎస్ జల్‌పల్లి మున్సిపాలిటీ అధికార ప్రతినిధి సయ్యద్ అబ్దుల్ రవూఫ్, ప్రధాన కార్యదర్శి మిర్జా షాకీర్ బేగ్‌లు తమ అనుచరులు ఫైసల్ ఖాన్, మహ్మద్ సాజిద్, మహ్మద్ ముజమిల్, సయ్యద్ అలీ పాషలతో కలిసి మంగళవారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి కేఎల్‌ఆర్, పీసీసీ అధికార ప్రతినిధి నిజాముద్దీన్‌లు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీజేపీ పాలనలో ముస్లిం, మైనార్టీలకు రక్షణ లేకుండా పోతుందన్నారు. లౌకిక పార్టీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. కష్టపడి పనిచేసేవారికి భవిష్యత్‌లో తగిన గుర్తింపు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జల్‌పల్లి వర్కింగ్ ప్రసిడెంట్ ఎంఎ బారీ, సీనియర్ నాయకుడు చలువాది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



కేఎల్లార్, నిజాముద్దీన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

యాచారం: మండల పరిధిలోని చింతపట్లలో మంగళవారం జాన్సన్ కంట్రోల్ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ప్రతినిధులు పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. కాగా ఆ సంస్థ గ్రామంలో ఇప్పటికే ఇంకుడు గుంతలు తీయించడం, ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పలు అభివృద్ధి పనులను చేపట్టింది. తాజాగా ప్రభుత్వ పాఠశాల తరగతి గదుల్లో ఫ్యాన్లు, విద్యుత్ వైర్లు బిగించడం తదితర అభివృద్ధి పనులను చేపట్టింది. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ ప్రతినిధులు శ్రీరాజ్‌కుమార్, నరేష్, వెంకటసుబ్బరాజు, గ్రామ ప్రత్యేకాధికారి సందీప్‌కుమార్, ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ శోభాదేవి, పీఈటీ సాబేర్ పాల్గొన్నారు.